# సందేహాలు - సమాధానాలు

నిర్వహణ : శ్రీ సి. రమేష్, e.mail : ramesh1762@gmail.com.

**సి. నాగరాజు, ఆదోని**

**సందే : ఇటీవల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాలలో ఆ విషయం వ్రాసి, 'లీవ్' మంజూరు చేసిన విషయాన్ని వ్రాయాలని మా మున్సిపాలిటిని తనిఖీ చేసిన లోకల్ ఫండు అధికారులు అంటున్నారు. ఇది అవసరమా?**

సమా : అవసరం లేదు. సమ్మె కాలం స్పెషల్ లీవ్‌గా పరిగణించినారు. ఈ 'లీవ్' ఏ సెలవు ఖాతాలోనూ తగ్గించరు. అలాగే సెలవు కాలాన్ని భవిష్యత్తులో 'Compensate' చెయ్యాల్సివుంటుంది. అందుచేత ఈ సెలవు విషయాన్ని సర్వీసు పుస్తకంలో నమోదు చెయ్యాల్సిన అవసరం లేదు.

**శ్రీ వై. వెంకటేశ్వరరెడ్డి, సి.బి. పల్లి, వరంగల్ జిల్లా**

**సందే : ది. 25-10-1998 రోజున ఎస్‌జిటిగా నియమించబడి సదరు అప్రెంటీస్ కాలంలో 56 రోజులు జీతనష్టం సెలవు వాడుకొన్నాను. రెగ్యులర్ స్కేలు ది. 25-12-2000 నాడు ఇవ్వడం జరిగింది. 8 సం॥ల స్కేలు ఎప్పటినుండి వస్తుంది.**

సమా : మీ 8 సం॥ల స్కేలు కూడా 56 రోజులు వాయిదా పడుతుంది. ఇంక్రిమెంటుకు లెక్కించబడని కాలం 8 సం॥ల స్కేలుకు కూడా లెక్కించబడదు. (G.O.Ms.No. 117 F&P Dt. 25-5-1981.

**శ్రీ టి. శ్రీనివాసులు, హలహర్వి**

**సందే : ది. 25-11-2005 నాడు అప్రంటీస్ ఎస్‌జిటిగా నియమించబడి 2 సం॥ల తరువాత రెగ్యులర్ స్కేలు తీసుకొన్న ఉపాధ్యాయుడి మొదట వార్షిక ఇంక్రిమెంటు ది. 25-11-2008 నాడు వస్తుందని, నెల మొదట తేదీకి రాదని మా అధికారులు అంటున్నారు. సరియేనా?**

సమా : కాదు. మొదట ఇంక్రిమెంటు కూడా 12 నెలల కాలం ముగియక ముందే ఇవ్వాలని స్పష్టమైన ఉత్తర్వులు వున్నాయి. (ప్రభుత్వ మెమో 49643 -A/2111-FR-74-1, Dt. 6-10-1974) G.O.Ms.No. 133 F&P Dt. 13-5-1974 ప్రకారం నెలమధ్యలో ఇంక్రిమెంటు తేదీ వుండే ప్రశ్నేలేదు. అందరి ఇంక్రిమెంట్లు ఆయా నెలల మొదటి తేదీలుగానే వుంటాయి/వుండాలి.

**శ్రీ ఎండి.ఎ. హక్, అయ్యవారిపల్లె, మహబూబ్‌నగర్ జిల్లా**

**సందే : అ) నేను స్కూల్ అసిస్టెంట్ (సోషల్)గా 2000 సంవత్సరం నుండి పనిచేస్తున్నాను. నేను ఎస్.ఎస్.సి.లో తెలుగు మీడియం, ఇంటర్ (బై.పి.సి) ఇంగ్లీషు మీడియం, సెకండ్ లాంగ్వేజిగా హిందీతోనూ, డిగ్రీలో బి.కాం. ఇంగ్లీషు మీడియం, సెకండ్ లాంగ్వేజీగా పర్షియన్‌గానూ చదివాను. తదుపరి ప్రమోషన్ కోసం ఏయే డిపార్టుమెంటల్ పరీక్షలు పాస్ కావాలి.**

సమా : స్కూల్ అసిస్టెంట్లు తమ తదుపరి ప్రమోషన్ కోసం క్రింది శాఖాపరమైన పరీక్షలు పాస్ కావాలి.

1. Gazetted Officers in Edn., Dept. పరీక్ష.
2. Accounts Test for executive officers.
3. Special Language Test for Officers of Edn. Dept. in Telugu in Higher standard.
4. Special Language Test for Officers of Edn. Dept. in Hindi/Urdu of Lower Standard.

గమనిక : 1 : ఇంటర్ మరియు ఆపై కోర్సులలో తెలుగుభాషగా చదివిన వారు వరుస సంఖ్య : 3వ పరీక్ష పాస్ కానవసరం లేదు. మీరు అలా పాస్ కాలేదు కాబట్టి ఈ పరీక్ష పాస్ కావాలి.

గమనిక : 2 : 10వ తరగతిలో లేదా ఆపైన కోర్సులలో హిందీ/ఉర్దూలలో ఏదో ఒక దానికి ఒక భాషగా చదివిన వారు వరుస సంఖ్య : 4 పరీక్ష పాస్ కానవసరం లేదు (మీ విషయంలో ఈ పరీక్ష అవసరం లేదు).

గమనిక : 3 : 45 సం॥ల వయస్సు పూర్తి చేసినవారు సర్వీసులో ఒక ప్రమోషన్ కూడా తీసుకొనకుండా వుంటే పై 4 పరీక్షలు పాస్ కానవసరం లేదు.

గమనిక : 4: 50 సం॥ల వయస్సు పూర్తిచేసిన వారు ఎటువంటి శాఖాపరమైన పరీక్ష పాస్ కానవసరం లేదు.

**ఆ) Visually handicapped (40%) వున్న వారికి శాఖాపరమైన పరీక్షల ఉత్తీర్ణత నుండి మినహాయింపు వున్నదా?**

సమా : లేదు.

**శ్రీ లక్ష్మీనారాయణ, ఖమ్మం**

**సందే : 18 సం॥ల సర్వీసు పూర్తి చేసిన ఒక ఉపాధ్యాయిని విదేశాల్లో వున్న తన కూతురుకు సహాయపడేందుకు కనీసం 6 నెలలు పాటు సెలవు పెట్టుకోవాలని వుంది. విదేశాలకు వెళ్ళేందుకు మెడికల్ లీవు పెట్టవచ్చునా? అందే విధంగా ఈవిడ వాలంటరి రిటైర్‌మెంటు తీసుకొనవచ్చునా?**

సమా : విదేశాలకు వెళ్ళేందుకు మెడికల్ లీవ్ పెట్టుకోరాదు. HalfPay Leave/Earned Leave/EOL లలో ఏదో ఒకటి పెట్టుకోవాలి. ఇంతవరకు వాడుకొనకుండా వుంటే, వీరి HPL ఖాతాలో 360 సెలవులు వుంటాయి. HPL on private affairs పై విదేశాలకు వెళ్ళేందుకు సెలవు దరఖాస్తు చేసుకోమనండి. ఒకవేళ తగినన్ని HPL లు నిలువలో లేకపోతే మిగిలినవి EOL గా పెట్టుకోమనండి.

వాలంటరి రిటైర్‌మెంట్ కోసం కనీసం 20 సం॥ల సర్వీసు పూర్తిచేసి వుండాలి. తక్కువ సర్వీసు వున్నవారి దరఖాస్తులు తిరస్కరించబడతాయి. A.P. Revised pension rules, 1980 లోని రూల్ 43 (1).

**సందే : ఒక ఉద్యోగికి జనవరిలో ఇంక్రిమెంటు వున్నది. అదే నెలలో ప్రమోషన్ వచ్చినది. వీరు అప్పుడే 8 సం॥ల స్కేలు తీసుకొన్నారు. వీరి F.R. 22(B) ప్రకారం రెండు ఇంక్రిమెంట్లు వస్తాయా?**

సమా : అవును. వస్తాయి. జనవరి 1వ తేదీ వార్షిక ఇంక్రిమెంటు తీసుకొని, ఆ తరువాత ప్రమోషన్ పోస్టులో చేరిన తేదీనాడు F.R. 22 B ప్రకారం ఆప్షన్ ఇచ్చుకొని రెండు ఇంక్రిమెంట్లతో వేతన స్థిరీకరణ చేసుకోమనండి. అదే విధంగా భవిష్యత్తులో కూడా జనవరి 1వ తేదీ ఇంక్రిమెంటుగా కొనసాగుతుంది.

**సందే : బి.కాం. బిఇడి అర్హతతో ఎస్.జి.టి.గా చేరిన నేను ఎం.ఎ. తెలుగు చదివాను. బి.ఇడి తెలుగు మెథడాలజి అప్పటికే వుంది. నేను స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) అనగా గ్రేడ్-I తెలుగు పండితుని పోస్టుకు అర్హుడినేనా?**

సమా : అవును. ఎం.ఎ., తెలుగు మరియు బి.ఇడి తెలుగు మెథడాలజి అర్హతలుండే స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ప్రమోషన్ ఇస్తారు.

సందే : **కంపాషినేట్ పథకం క్రింద ఎస్.జి.టి. ఉపాధ్యాయుని పోస్టు ఇచ్చారు. ఆ కాలంలో అప్రెంటీస్ పథకం అమలులో వున్నందు వలన ముందుగా రెండు సంవత్సరములు అప్రెంటీస్‌గా పని చెయ్యాల్సివుందని ఆకాలంలో ఎక్కువ చెల్లించిన మొత్తం రికవరి కట్టాల్సివుందని ఇప్పుడంటున్నారు. వాస్తవ పరిస్థితి ఏమిటి?**

సమా : సర్వీసులో మరణించిన ఉద్యోగి కుటుంబం 'distress' కు లోనుకాకూడదని కంపాషినేట్ పథకం క్రింద ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. ఇది సాధారణ 'ఎంపిక పద్ధతి'కి భిన్నంగా ఉద్యోగం ఇచ్చే పద్ధతి. మీ ఉద్యోగం ఇచ్చేటప్పుడు రెండు సం॥లు అప్రెంటీస్‌గా పనిచెయ్యాలన్న ప్రభుత్వ ఉత్తర్వు ఏదీ అమలులో లేదు. అందుచేత మీకు 'రికవరి' వచ్చే ప్రశ్నేలేదు.

**శ్రీ రాజు, నల్గొండ**

సందే : **2002 జనవరిలో అప్రంటీస్ ఎస్‌జిటిగా ఉద్యోగంలో చేరినా ఉపాధ్యాయుడు ఇప్పుడు క్రొత్త డిఎస్‌సిలో దరఖాస్తు చేసి స్కూల్ అసిస్టెంటుగా ఎంపికైతే ఏ పెన్షన్ నిబంధనలు అమలవుతాయి.**

సమా : పాత పెన్షన్ నిబంధనలు అర్హత వున్న ఉద్యోగులు క్రొత్తగా DSC/ APPSC లో ఇతర పోస్టులకు ఎంపికై చేరితే వారికి పాత పెన్షన్ నిబంధనలు అమలవుతాయని స్పష్టమైన ఉత్తర్వులున్నాయి. (ప్రభుత్వ మెమో నెం. 21944/379/A2/Pen.I/2005 ఆర్థికశాఖ, తేది: 26-9-2005).

**శ్రీమతి వై. వల్లీకుమారి, రిటైర్డ్ టీచర్, నూజివీడు**

సందే : **నా కుమార్తె 1994లో జూనియర్ అసిస్టెంట్‌గా మండల ఆఫీసులో చేరినది. 1999లో రుమాటాయిడ్ ఆర్థ్రైటిస్ వచ్చి శరీరంలో ఎముకలు, కీళ్ళు దెబ్బతిన్నవి. జిల్లా మెడికల్ బోర్డు వారు 60% అంగవైకల్యం వున్నట్లు ది. 5-7-2002నాడు సర్టిఫికేట్ ఇచ్చారు. ది. 24-11-2008 నాడు PHC అలవెన్సు కోసం దరఖాస్తు చేసుకొన్నది. ఎప్పటినుండి బకాయిలు వస్తాయి.**

సమా : G.O.Ms.No. 169 F&P, తేది: 26-4-84 ప్రకారం మీరు కార్యాలయానికి మెడికల్ సర్టిఫికెట్ సమర్పించినప్పటి నుండి బకాయిలు చెల్లింపబడతాయి.

గమనిక :

1. ఈ శీర్షికకు సందేహాలు వ్రాసేవారు సి. రమేష్, ఇంటి నెం. 78/ 4-19-15 న్యూకృష్ణానగర్, కర్నూలు-518002కు వ్రాయాలి.
2. వెంటనే సమాధానం కావాల్సిన వారు ramesh1762@gmail.com నకు ఇ.మెయిల్ పంపండి.
3. మీ చందాను స్పష్టంగా వ్రాయండి.

www.stuap.org